




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 18-09-2025 పేజీలు : 17


### సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

## విస్తృత ఏర్పాట్లు చేయండి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ
- నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపిలతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి

మిగతా 12లో...

# తెల్లవారక ముందే పల్లె లేస్తోంది..






**వరంగల్ :** తెల్లవారకముందే పల్లెలేస్తోంది. రైతులందరిని తట్టి లేపుతోంది. వ్యవసాయ పనులకు పరుగులు తీయాల్సిన రైతులు ఎరువుల కోసం వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, గ్రోమోర్ కేంద్రాలు, రైతు వేదికలు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. నిలబడే సత్తువలేక ఆధార్ కార్డులు, పాసుబుక్కులు, చెప్పులు, పాలడబ్బాలను వరుసలో పెడుతున్నారు. జిల్లాలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఇబ్బందులు ఉన్నా జిల్లా రైతులకు యూరియా కష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నిరంతరం వ్యవసాయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. స్వయంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఎరువుల విక్రయ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. యూరియా కొరత ఎప్పుడు తీరుతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు నిరసనలు, ఆందోళనకు దిగుతున్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, గ్రోమోర్ కేంద్రాల వద్ద ఎరువుల కోసం బారులు తీరుతున్న రైతులు సహనం నశించి రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలకు దిగుతున్నారు. సిబ్బందితో వాగ్వాదం పెట్టుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో ఎరువులు పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎరువులు వస్తున్నాయని తెలియడంతోనే రైతులు తెల్లవారు జాము నుంచే క్యూలు కడుతున్నారు. పొద్దంతా యూరియా కోసం క్యూలు కట్టిన ఒక బస్తా మాత్రమే దొరుకుతోంది. దానికి కూడా గ్యారెంటీ లేని పరిస్థితిలో రైతులు ఆందోళన చేస్తున్నారు. శనివారం జిల్లాలోని చందుర్తి మండలం మూడపల్లిలో అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. మండల కేంద్రంలో టోకెన్ల కోసం రైతులు బారులు తీరి ఇబ్బందులు పడ్డారు. గంభీరావుపేట మండల కేంద్రంలో రైతులు ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బంది పడడం కనిపించింది.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం షామీర్ పేట లోని చంపక్ హిల్స్ వద్ద ఉన్న ఎంసిహెచ్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి ...

మిగతా 5లో...



### బీఆర్ఎస్ నేతల

## ప్రవర్తన సిగ్గుచేటు

- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి
- బీజేపీతో లోపాయికారి ఒప్పందాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ కు బుద్ధి చెప్తారు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

మిగతా 15లో...



## బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** చేన్నరావుపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలుతెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ మండల అధ్యక్షులు దామరుప్పుల రాజశేఖర్ జాతీయ జెండా ఎగరావేశారు..ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 జన్మదినన్ని పురస్కరించుకొని కేక్ కోయడంజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, ఉపాధ్యక్షులు కాందాల చంద్రమౌళి, ఎదునూరి విజయకుమార్, కార్యదర్శి కొండ్లి లక్ష్మీనర్సయ్య, గుగులోతు నరేష్, బీజేవైఎం అధ్యక్షులు కోరే రాకేష్, ఓబీసీ అధ్యక్షులు వీరమళ్ళ మహేందర్, కిషన్ మోర్చా అధ్యక్షులు కోరే మల్లయ్య, దామరుప్పుల శ్రీను,మెరుగు కుమారుస్వామి లావుద్య సుమన్, పడిందం హరికృష్ణ, కాటి హరీష్, గుగులోతు వీరు, బానోత్ వెంకన్న, వడ్లకొండ శేఖర్,కోటగిరి నారాయణ, బానోత్ వినోద్, బానోత్ నరేష్ నాయక్, భూక్యా లచ్చు, బానోత్ బాలాజీ, నూనె శ్రీనాధ్, భూక్యా నరేష్, దమరుప్పుల చిన్న శ్రీను, పొన్నాల నవీన్, లావుద్య రాజు, నావిండ్ల రాజు, ముత్యం కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## పొదల్లోకి దూసుకెళ్లిన కారు..త్రుటిలో తప్పిన ముప్పు.

**సంగెం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):** మండలంలోని సంగెం-చింతలపల్లి రోడ్డులో కుంటపల్లి క్రాస్ దాటాక బుధవారం రోజున సాయంత్రం ప్రమాదం జరిగింది. చింతలపల్లి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి పొలం ముల్లాపొదల్లోకి దూసుకెళ్లింది. చెట్లకు తగిలి కారు నిలిచిపోవడంతో ముందున్న గుంతలో పడలేదు. లేదంటే కారు డ్రైవర్‌కు ముప్పు కలిగేది. మద్యం తాగి డ్రైవ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్**



**సంగెం,గీసుగొండ,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా బిజెపి డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికోప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ జిల్లా నాయకులు అరే కుమార్,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,బొమ్మగాని దిలీప్ కుమార్,డీవిజన్ కార్యదర్శి వేణు,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ గణేష్,భూత్ అధ్యక్షులు పర్శ నాగరాజు,లింగమూర్తి,పొలాబోయిన నవీన్,గట్టికొప్పుల వీరేశం,బామాండ్లపెల్లి విజయ్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే దొంతి

**2 కోట్ల 30 లక్షల రూపాయల తో సీసీ రోడ్లు డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**
దేశం అభివృద్ధి చెందాలంటే మొదట ను అభివృద్ధి జరగాలని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి హాజరై శంకుస్థాపనచేసిన సందర్భంగా ఆయన అన్నారు. మండలంలోని లింగపురం కోనాపురం ఉప్పర పెల్లి అక్కల్ చెడ అమీనాబాద్ బొజేరువు లింగగిరి గ్రామాల్లో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు..కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభి వృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని వారు అన్నారు.. మండలం లోని అన్ని గ్రామాలకు త్వరలోనే నిధులివ్వడం జరుగుతుందని మహిళ సంఘాల భవనాలకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే దొంతి అన్నారు..ఎస్సి సబ్ ప్లాన్ క్రింద సుమారు 2 కోట్ల 30 లక్షల రూపాయల నిధులనీ కేటాయించామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు మాజీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జిల్లా కమిటీ బ్లాక్ కమిటీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మహిళ కాంగ్రెస్ జిల్లా మండల నాయకురాలు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్లో ప్రజా పాలన దినోత్సవం



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం నుండి సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారికంగా జరపడాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం ప్రార్థన సమయంలో పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ ఉపాధ్యాయులతో కలిసి తెలంగాణతల్లికి పూలమాలలతో అలంకరణ చేశారు. తదనంతరం జాతీయ జెండావిష్కరణ చేసి, తెలంగాణ చారిత్రక నేపథ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆంగ్లోపాధ్యాయుడు కందగట్ల గణేష్ తెలంగాణ రాష్ట్ర ఘనత గురించి కవిత పఠనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జయశ్రీ, రుద్రమదేవి, రాజు, మోహన్ రావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జననాయకుడు"ప్రధానమంత్రి నరేంద్రమోడీ"..జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి(సి.ఎం)**



**సంగెం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):**
దేశ అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సీఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గంగపుత్ర కమిటీ హాల్ ఆవరణలో స్వతంత్ర జెండా ఎగుర వేయడం జరిగింది. తదానంతరం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో రక్తదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరిరావు,కౌన్సిల్ జిల్లా సభ్యులు బుట్టి కుమారస్వామీ,బిజెపి సీనియర్ నాయకులు తక్కలపల్లి వెంకటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి,గొర్ల కాపర్ల సంఘం జిల్లా కన్వీనర్ జక్కచేరాలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శిలు ఫైండ్ల శ్యామ్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి,మండల ఉపాధ్యక్షులు ఇటుకల కరుణాకర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రంగరాజు కృష్ణ,మండల కార్యదర్శిలు దాసరి కుమారస్వామి,మండల కార్యదర్శి నంద్యాల సతీష్ మండల ఉపాధ్యక్షులు బుల్లబోయిన కుమారస్వామి,మాజోజి నరసయ్య,పోలింగ్ బూత్ అధ్యక్షులు రవి,వీరస్వామి,ఎల్లగౌడ్ గోపాల్ అభరబోయిన ప్రభాకర్ బోనాల రాజు బెజ్జంకి రాజు భూక్య మల్లేష్ రమేష్ శశి ఉప సర్పంచ్ రాజా వీరు మండల కార్యవర్గ సభ్యులు భోగి సంపత్ పరికి స్వామి గొల్లపల్లి అధ్యక్షులు దాసరి నరేష్ చింతలపల్లి అధ్యక్షులు వీరస్వామి రంగంపేట అధ్యక్షులు ఇమ్మడి బాబు రమణచారి తీగరాజు పల్లి అధ్యక్షులు మురళీధర్ పిట్టల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవం

**ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు.**

**ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరేలా కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే నాగరాజు.**

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 17.(ప్రజా జ్యోతి):**



ఎందరో మహనీయుల త్యాగఫలం. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.తొలుత మహిళలు కోలాటాల, నృత్యాల నడుమ ఎమ్మెల్యే నాగరాజుకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.నా తెలంగాణ - కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూ.ప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు.ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని గుర్తుచేయాలి. ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు ప్రజల కోసం, ప్రజలతో కలిసి ఉండాలని చెప్పాలి. ప్రజలకు అందించే సేవల్లో అవినీతి రహితమైన పాలనను కొనసాగించే కట్టుబాటు.ప్రతి రూపాయి ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని నమ్మకం కలిగించాలన్నారు.ప్రజా ప్రతినిధి, అధికారి అనే తేడా లేకుండా అందరూ ప్రజల సేవకులమేనని చెప్పాలి.ప్రతి పేదవానికి, సాధారణ మనిషికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయడం నా కర్తవ్యం అని స్పష్టం చేయాలన్నారు.డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ సర్వీసులు ద్వారా సమయానికి సేవలు అందించడం.యువత, మహిళలు, రైతులు, వృద్ధులు అందరికీ సులభమైన సేవలు అందించేందుకు కొత్త పద్ధతులు ప్రవేశపెట్టడం అన్నారు..ప్రజల సమస్యలు వినడం, వాటిని పరిష్కరించడం తన బాధ్యత అని చెప్పాలి. "ప్రజలే పాలకులు %-% మేము ప్రతినిధులు" అన్న భావనను ప్రోత్సహించాలి. వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు. ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి అందే విధంగా సంక్షేమ పథకాలు విస్తరించాలనేది నా యొక్క గొప్పసంకల్పం అన్నారు."ప్రజా పాలన అంటే ప్రజలతో కలిసి, ప్రజల కోసం నడిచే పాలన. నేను ప్రజా ప్రతినిధిని మాత్రమే కాదు, మీ సేవకుడిని. మీ సమస్యలు %-% నా సమస్యలు. మీ అభివృద్ధే %-% నా ధ్యేయం.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ అధ్యక్షుడు భాను, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్లా యాకాంతం వర్ధన్నపేట తహసీల్దార్ విజయ సాగర్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం అధ్యక్షతన చెన్నారావుపేట్ మండల కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల అసోసియేషన్ లీగల్ అథారిటీ నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ సాధు నర్సింగరావు, మానవ హక్కుల పోరం మండల అదక్షురాలు గంగిడి కవిత, మండల సమైక్య అధ్యక్షురాలు దొడ్డ వెంకటలక్ష్మి, కోశాధికారి మేడి మాధవి, మానవ హక్కుల ఫోరం మండల కన్వీనర్ చింత మంజుల,చెక్క సుజాత,పుప్పాల రజిత,సురేందర్, సురేష్, విజేందర్,ఉమ, బొమ్మ కంటి రాజు ,మంద చిన్ని, మంద విజయ్,మొలుగురి స్వామి,మంద శ్వామి,తుమ్మలపల్లి అనిల్ లు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**వెంకటాపురం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఉన్న బిజెపి పార్టీ దిమ్మవద్ద జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ప్రధానమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంచిపెట్టారు.వీరభద్రవరం గ్రామానికి చెందిన కొప్పుల సాంబయ్య,బందా సురేందర్,నరేష్ లు భారతీయ జనతా పార్టీలో చేరగా సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి,మండల అధ్యక్షుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్,మండల ప్రధాన కార్యదర్శులు నోముల శ్రీకిషన్,సాధన పల్లి విజయ్ కుమార్,సీనియర్ నాయకులు తంగెళ్లపల్లి ప్రసాద్,జల్లికంపల లక్ష్మీపతి,తుమ్మ సర్వేశ్,మండల ఉపాధ్యక్షులు తోటా సతీష్,అంకాల దుర్గ,మండల కార్యదర్శి రామిల్ల రాజు,కుంజ నరేందర్,చిట్టెం ఈశ్వరరావు,యువ మోర్చా నాయకులు ముదుంబా లోకేష్,కల్వచర్ల నవీన్,నాగేంద్రబాబు,ముత్తయ్య,బిఎంఎస్ ఆటో యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గవిచర్ల గ్రామంలో ఘనంగా మోడీ పుట్టినరోజు వేడుకలు

**-పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు**

**సంగెం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గవిచర్ల గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సపావట్ మహేందర్ నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి కుస కరుణాకర్,బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్)మాజీ మండల అధ్యక్షులు వడ్డి దేవేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులుకీసరీ వీరయ్య భూక్యా వేంకన్న మండల కోశాధికారి కూస కరుణాకర్ మండల ఉపాధ్యక్షులు పోలబోయిన పైడి శక్తి కేంద్ర ఇన్చార్జులు గోనె ముకుందం పెండ్లి రమేష్ లోహీత బూత్ అధ్యక్షులు గుగులోతు బాలు తండ బూత్ అధ్యక్షులు గుగులోతు సారయ్య సింగం కుమారస్వామి సింగిరెడ్డి రాజు శ్రవన్ వేంకన్న సుమన్ నాయక్ బిక్ష నాయక్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.



# ఏకరూప దుస్తులు కుట్టించిన తల్లిదండ్రులు

# పంపిణీ చేసిన ఎంఈఓ రఘునందన్ రెడ్డి

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**



రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రు లు కుట్టించిన ఏకరూప దుస్తులను బుధ వారం మండల విద్యాశాఖ అధికారి రఘు నందన్ రెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థులు ఆటలాడే సమయంలో సౌకర్యవంతంగా ఉంటుందనే ఉద్దేశంతో వారి తల్లిదండ్రులు ఒక్కో డ్రెస్సుకు 300 ఖర్చు చేసి ఈ దుస్తులను సమకూర్చారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో సమకూర్చుకున్న ఈ దుస్తులను 57 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు విజయ మేరీ, థామసమ్మ, శివకుమార్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎఎంసి చైర్మన్ "నరుకుడు వెంకటయ్య

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**
1947, ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగమై లేదు. హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో మగ్గుతూ ఉండేది. అప్పుడు భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారి సూచన మేరకు అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆధ్వర్యంలో 1948, సెప్టెంబర్ 13 న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంపై ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టింది. భారత ప్రభుత్వ సైనిక చర్యకు తలొగ్గిన నిజాం ప్రభువు 1948 సెప్టెంబర్ 17 న భారత ప్రభుత్వానికి లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగింది. 2023 వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజును ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని చెప్పి నిర్ణయించి గత సంవత్సరం సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని రాష్ట్రంలో అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం. వేడుకలలో భాగంగా మార్కెట్ కార్యాలయం నందు మహనీయుల చిత్ర



పటాలకు పూలమాలలు వేసి మూడు రంగుల మూవెన్నల జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ,1948 లో హైదరాబాద్ సంస్థానం భారత దేశములో విలీనం అయ్యే నాటికి ఇంకా పుట్టనే పుట్టని భారతీయ జనతా పార్టీ ఈ రోజు ముందు కొచ్చి తెలంగాణ విలీనమా,విమోచనమా? అని రచ్చ చేయడమంటే నిస్సిగ్గుగా చరిత్ర ను,వక్రీకరించడమే దేశం కోసం పోరాటాలు,అత్మ బలి దానం చేసిన నాయకుల పేర్ల ను,ఆర్ .ఎస్.ఎస్ %ఢ% బీజేపీ నాయకులు వాస్తవాలను మర్చి వాడుకొని వారి ఆత్మ ఘోషకు కరకులవుతారు భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 33 ఏళ్లకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం చెందింది. భారత స్వతంత్ర సమరంలో వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో ఆర్.ఎస్.ఎస్%ఢ% బీజేపీ ఏమి లేదని చరిత్రను చదివితే తేటతెల్లమవుచున్నది .1948 లో భారతీయ జనతా పార్టీ లేదు ఆర్.ఎస్.ఎస్ ఉన్నా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వారెవ్వరు పాల్గొనలేదు. ఈ కార్యక్రమములో మార్కెట్ డైరెక్టర్లు ఎద్దు శ్రీనివాస్,బండి సంపత్ గౌడ్,ఎండి మహమ్మద్,కాటబోయిన సంపత్,అంగోత్ నాను నాయక్,కర్ర మాలతి రెడ్డి,అల్ల కొమురయ్య, సెక్రెటరీ శ్రీనివాస్ రాజు, సూపర్ వైజర్ వెంకన్న,ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బిజెపి నాయకుల తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రజా జ్యోతి న్యూస్//నర్మెట:**
తెలంగాణ విమోచన దినోత్సవంసందర్భంగా నర్మెట చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,భరతమాత చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవడం ,ఇదే రోజున ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషకరం అని అన్నారు .విమోచనమైనా, విలీనమైనా హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో కలిసిపోయి, నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజల






గుండెల్లో ఆనంద కెరటాలను ఎగరవేసిన రోజు అన్నారు. కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు,మాజీ మండల అధ్యక్షులు రంగు మురళి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మెతుకు సిద్ధులు, రాజబోయిన జహంగీర్, బిజెపి నర్మేట మండల ప్రధాన కార్యదర్శులు చెవుల రాజు, జంగిటి నాగేశ్వర్ బిజెపి మండల కార్యదర్శి మాలో నాగేష్,సీనియర్ నాయకులు గంగం గాల్ రెడ్డి, పాతూరి నారాయణరెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్, యువమోర్చా మండల అధ్యక్షులు అవినాష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకన్ రంజిత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కపిల్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు వైద్యం సుధాకర్,బుక్య సురేష్,నాగరాజు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో మెగా రక్తదాన శిబిరం

**- ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలావరంగల్ మండలం రంగశాయిపేటలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బిజెపి ఖిలా వరంగల్ మండలాధ్యక్షుడు తాళ్లపెళ్ళి అర్జున్ గౌడ్ అద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రంగశాయిపేట ప్రాంతంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే మహత్తరసేవనీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గవిచర్ల క్రాస్ రోడ్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వన్నాల వెంకటరమణ, ఓబీసీ




మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, సిద్ధం నరేష్, అంకాల జనార్ధన్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, శ్రీ రామోజు మోహన చారి, మండల అధ్యక్షులు రఫీ, కౌన్సిల్ మెంబర్ నాగరాజు, ఆరె కార్తీక్, చాపల నాగరాజు, దారబోయిన అనిల్, క్యాతం రంజిత్, టీ శివ, పరమేష్, మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, స్వర్ణ, నిహారిక మరియు మండల, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి, మహా యజ్ఞం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖమ్మం ప్రధాన రహదారి నాగేంద్ర నగర్ లో బుధవారం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మహా యజ్ఞాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం ఈ యజ్ఞాన్ని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. అనంతరం వేలాది మందికి మహా అన్నదానాన్ని నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా విశ్వకర్మలు విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తూ సృష్టికి మూలమైనటువంటి విశ్వకర్మల ప్రత్యేకతను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నామోజు కనకాచారి, గౌరవ అధ్యక్షులు నామోజు జగన్నాథ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు చెల్లోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి కొండవర్తి వెంకటేశ్వర్లు చారి, కోశాధికారి వెలిసోజు మురళి చారి, శ్రీరామోజు రమేష్ చారి, సలహాదారులు పొనుగోటి మనోహర చారి, జూపాక నరేంద్ర చారి, కార్యవర్గ సభ్యులు నంచర్ల వీరస్వామి చారి, మహారాజు రాజు చారి, అసం బ్రహ్మాచారి, సాంబమూర్తి చారి, ఆకోజు వీరస్వామి చారి, నంజర్ల ఈశ్వర చారి, కసుపాద శ్రీనివాసచారి, బాణాల రుకేంద్రాచారి ,గుగ్గిల రవీంద్ర చారి, ఎర్రోజు మణికంఠ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాటినమ్ జూబిలీ హై స్కూల్ లో సేవా గౌరవ దినోత్సవం




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరం అబ్బనికుంట లోని ప్లాటినమ్ జూబిలీ హై స్కూల్లో సేవా గౌరవ దినోత్సవంను బుధవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాలలో అంకితభావంతో సేవలందిస్తున్న సహాయక సిబ్బందికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సహాయక సిబ్బందిని పాఠశాల నాయకత్వ బృందం పూలతో సత్కరించి, అనంతరం టీ మరియు అల్పాహారం అందజేశారు. "సేవా గౌరవ దినోత్సవం" అనే శీర్షికతో ప్రత్యేకమైన బ్యాక్‌డ్రాప్‌ను ఏర్పాటు చేసి కార్యక్రమానికి శోభను చేకూర్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణాత్మక జీవిత సంఘటనలపై ఆధారపడి రూపొందిన పురస్కార విజేత చిత్రమైన "ఛలో జీవితే హై" చిత్రాన్ని విద్యార్థులు వీక్షించారు. తరగతి గదులలో ఎడ్-టెక్ సాంకేతిక వ్యవస్థల సాయంతో చిత్రాన్ని వీక్షించిన తర్వాత, విద్యార్థులు తమ అభిప్రాయాలను ఇంగ్లీష్, హిందీ మరియు తెలుగు భాషల్లో పంచుకున్నారు. అసెంబ్లీలో చిత్రంపై ఆధారిత చిన్న క్విజ్ పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో సమానమైన శ్రమ, గౌరవంపై అవగాహన కల్పించే విలువలపై ప్రసంగాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రతిబింబ కార్యక్రమంగా, విద్యార్థులు చిత్రంలో నుంచి మరియు సేవా గౌరవ దినోత్సవం వేడుకలలో నుంచి నేర్చుకున్న అంశాలను పంచుకుంటూ ప్రధానమంత్రికి లేఖలు రాయాలని సూచించారు. ఈ లేఖలను ఎడ్యుకేషన్ వరల్డ్ ద్వారా పంపించనున్నారు. ఇందులో ప్రతి పాత్ర ముఖ్యమని, ప్రతి సేవా కార్యం గౌరవానికి అర్హమని గుర్తుచేసే అద్భుతమైన సందర్భంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం

## -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం షామీర్ పేట లోని చంపక్ హిల్స్ వద్ద ఉన్న ఎంసిహెచ్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ను దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించగా, జిల్లాలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, లతో కలిసి ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడంతో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు. జిల్లా ( ఇంచార్జ్ ) కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ మహిళ అంటేనే కుటుంబమని మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తున్నారనే భావనతో ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రజలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రతిరోజు ప్రత్యేక నిపుణులచే సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మండల గ్రామస్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువును అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐదు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో మాధురి షా, ఆర్డీవో గోపి రామ్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఎం. సి.హెచ్ పిఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో సుదీర్, డాక్టర్లు స్వర్ణకుమారి, అజయ్, కమల్, గర్భిణీ స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట చెరువుకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వర్ధన్నపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి అన్నిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలోని కొనా రెడ్డి చెరువులోకి కట్టుకాలువ ద్వారా నీరు వచ్చి చేరింది.గత వారం రోజులుగా కొనాయిచలం నుండి వచ్చే కట్టుకాలువ పనులను శ్రద్ధగా పూర్తి చేసిన తరువాత ఈరోజు కాలువలోకి నీళ్ళు రావడం వర్ధన్నపేట ప్రజలలో సంతోషాన్ని నింపింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు ఆనందంతో వర్ధన్నపేటలోని క్యాంపు కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా కట్టుకాలువ వద్దకు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నిరెడ్డి కృష్ణారెడ్డి, ఐనవోలు దేవస్థానం ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. పత్రి భానుప్రసాద్, ఐనవోలు జడ్పీటీసీ అభ్యర్థి పోలేపల్లి బుచ్చిరెడ్డి, శ్రీపాద సతీష్, సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్, మల్లెపాక సమ్మయ్య, అంగోతు బిక్షపతి నాయక్, విలాసారపు వెంకట్ గౌడ్, మహమ్మద్ షబ్బీర్ అహ్మద్, బానోత్ రమేష్ నాయక్, బానోత్ బిక్షపతి నాయక్, నందిపాక భాస్కర్, నీరటి ఎల్లయ్యతో పాటు పలువురు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కృషి వర్ధన్నపేట ప్రాంత రైతాంగానికి, ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. కట్టుకాలువ ద్వారా చెరువుకు నీరు చేరడంతో తాగునీటి సమస్య కొంతవరకు తీరడమే కాకుండా, భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి కూడా మేలు జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గణపురంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్17:** విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం గణపురం మండల కేంద్రంలోని బాబా దేవాలయంలో విశ్వకర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిలుమోజు రాజు మండలం ఉపాధ్యక్షులు శీలవంతుల సాయి కృష్ణ కార్యదర్శి బాలాజీ నవీన్ ,గ్రామ అధ్యక్షుడు ముప్పుడోజ్ బ్రహ్మాచారి,చిలుమోజ్ కిరణ్ చిరు మోజు రాజు ,శంకర్ బాలాజీ కిరణ్ కొండపర్తి ప్రమోద్ తంగళ్ళపల్లి చక్రీధర్ ప్రణీత్ ముప్పుడోజు రాజు సతీష్ వేణు వంక శంకర్ ,గజ్జల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు స్వస్త్ నారీ..సశక్త్ పరివార్ అభియాన్' సద్వినియోగం చేసుకోవాలి

### 15 రోజులపాటు ప్రత్యేక వైద్య పరీక్షలు

### రక్తదాతలు పీహెచ్ సీలో పేరు నమోదు చేసుకోవాలి

### గణపురం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్17:** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం లో స్పెషలిస్ట్ వైద్యులచే శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. 17 సెప్టెంబర్ (బుధవారం) నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు దేశ - వ్యాప్తంగా 'స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేయనుందని అనూష వివరించారు.ఒక్కో రోజు ఒక స్పెషలిస్ట్ వైద్యులు ఉండే లా శిబిరాల షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు మొదట సీహెచ్సీలు, పీహెచ్సీలు అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో శిబిరాలు కొనసాగుతాయనిఈఎన్టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం,దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము, ఇతర కేన్సర్, రక్తహీనత, టెలిమానస్, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్సెల్ ఎనిమియా తదితర పరీక్షలు పీహెచ్ సీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు పీహెచ్సీలో సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చెల్పూర్ లో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

### జెండా ఆవిష్కరించిన నవీన్ రావు




**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్17:** మండలంలోని చెల్పూర్ లో బుధవారం ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అదేవిధంగా విమోచన దినోత్సవాన్ని ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి గ్రామస్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు.మోడీ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరై స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి అత్యంత పవిత్రమైన సేవ అని,ఒక బొట్టు రక్తం కూడా ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు. అలాంటి సేవను మోడీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, ప్రతి యువకుడు జీవితంలో కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత మగ్గంపురం రేషన్ డీలర్ పైన చర్యలు తీసుకోవాలి

## ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్న స్తున్న డీలర్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పాత ముగ్ధంపురం రేషన్ డీలర్ ఆకుల మనోహర్ పై న చర్యలు తీసుకోవాలి నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది రేషన్ కార్డులు వచ్చిన ప్రజల దగ్గర రేషన్ డీలర్ అయినటువంటి ఆకుల మనోహర్ వారికి బియ్యం ఇవ్వకుండా కార్డు సాంక్షన్ అయిన కూడా 2000 రూపాయలు ఇస్తేనే బియ్యం ఇస్తానని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది నన్ను ఎవరు ఏమి చేయలేరు నాకు ఏమీ కాదు అని ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అని కొత్త రేషన్ కార్డు వచ్చిన వారిని బెదిరించడం జరుగుతుంది ఇలాంటి రేషన్ డీలర్ పైనచర్యలు తీసుకోవాలని డీలర్ షిప్ ను రద్దు చేయాలని బియ్యం ఇచ్చే దగ్గర డబ్బా పెట్టి జోకడం బస్తా పెట్టి ఇవ్వకుండా రెండు మూడు కిలోలు తక్కువ ఇవ్వడం జరుగుతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ఆకుల మనోహర్ పై ఎంక్వయిరీ చేయాలని స్థానిక ఎమ్మార్వో మనోహర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా పాలన దినోత్సవం విజయవంతం పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు



**నర్మెట సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్మెట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహారెడ్డి మాట్లాడుతూ %-% "ప్రజా పాలన అంటే ప్రజలే అధిపతులు అన్న భావన. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేది ప్రజాస్వామ్యం. అలాంటి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబీసీ సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య గౌడ్, ఎస్టీ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు బాలుసింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు గొల్లపల్లి బాలచందర్ గౌడ్, కన్నెబోయిన రామకృష్ణ యాదవ్, బీసీ సేల్ మండల అధ్యక్షులు బండి అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నరేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎసర్ల అంజయ్య, నర్మెట టౌన్ అధ్యక్షులు ప్రజ్ఞాపూరం శ్రీధర్, ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు నూనవత్ రాజుకుమార్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివరాత్రి మహేష్, తుంగా యాదగిరి, లాలు, దేవసింగ్, హరిసింగ్, ప్రజ్ఞాపూరం శ్రీనివాస్తో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

## -ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన-బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా భరతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భరతమాత ముద్దుబిడ్డఅని బీజేపీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలను భాజపా శ్రేణులు నల్లబెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ, "75 సంవత్సరాల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి, భరతమాత ముద్దుబిడ్డగా 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న అపూర్వ నాయకుడు మోడీ అని అభివర్ణించారు. 2014లో ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశ ప్రజల క్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. యువకుడిలా ఉత్సాహంతో ప్రతిరోజూ 18 గంటలు పనిచేస్తూ భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పారని కొనియాడారు. మోడీ జనన విశేషాలను వివరించిన ఆయన, 1950 సెప్టెంబర్ 17న గుజరాత్ వాద్‌నగర్‌లో జన్మించిన మోడీ విద్యాభ్యాసం అనంతరం జనసంఘం, ఆపై బీజేపీలో కీలకపాత్ర పోషించారని, గుజరాత్ ముఖ్యమంత్రిత్వం నుండి భారత ప్రధానిగా ఎదిగి మూడవసారి ప్రధాని పదవిని చేపట్టిన అపూర్వ నాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా భాజపా శ్రేణులు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ వేడుకలో బీజేపీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, గుర్రపు నరేష్, భూక్యా మైభూ, కార్యదర్శి బూర కృష్ణ గౌడ్, గుంపుల రాజు, కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, పెరుమాండ్ల కోటి, ఊటుకూరి చిరంజీవి, వల్లే పర్వాతలు, యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మహిళా మోర్చా నాయకురాలు జంగిలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని జన్మదినం: గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**నెక్కొండ సెప్టెంబర్ 17 , (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని నెక్కొండ మండలం లోని అలంకానిపేట గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నీలం ఏలేందర్ , బూత్ అధ్యక్షులు ఎస్. రాజు, కె. శ్రీనివాస్ మరియు గ్రామ కార్యకర్తలందరూ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పడుతున్న శ్రమను గుర్తించి, వారి సేవలకు గుర్తుగా ఈ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర చాలా ముఖ్యమైనదని, వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది తమ పనిని కొనసాగించాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి, పువ్వులు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పారిశుద్ధ్య సిబ్బంది కూడా తమను గుర్తించి సత్కరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించారు.

# ఖాదర్ పేట నూతన జిపిఓ ను సన్మానించిన గ్రామస్తులు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బుధవారం పాత్రికేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూస సుదర్శన్ ఆధ్వర్యంలో నూతనంగా వీధుల్లో చేరిన జిపిఓ రమేష్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, గ్రామానికి జిపిఓగా మంచి పనులు గ్రామాభివృద్ధికి ఎప్పటిక ప్పుడు స్పందించి ప్రజలతో మమేకమై మీయొక్క విధులను సమర్ధవంతంగా నిర్వర్తించుకొంటూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందే విధంగా మీ యొక్క సేవలు గ్రామ ప్రజలకు అవసరమని అన్నారు. అదేవిధంగా మీ గొప్ప సంకల్పం ఈ ఉదయంతో మొదలై మంచి మనసుతో అది అందరికీ ఉపయాగ పడాలనీ కోరారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గూడ మహేందర్, ఉపాధ్యక్షులు కూస సాయిబాబు, మాజీ వార్డుమెంబర్ చాపల మధుకర్,యూత్ అధ్యక్షులు కూస కరుణాకర్, నాయకులు పెద్ది చంద్రయ్య, చెవ్వ యాదగిరి, మల్లయ్య, గూడ రమణారెడ్డి, కోనుకటి కుమారస్వామి,కూస రాంకుమార్, గుంటి రాజశేఖర్,వైనాల సందీప్ ఆశ కార్యకర్త నాగెల్లి సమ్మక్క సిబ్బంది కారోబార్ రాజు, ఎల్లమ్మ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**వాజేడు, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):**
ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను మండల కేంద్రంలోగల హనుమాన్ సెంటర్ లో బుధవారం విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కులాలకు చెందిన పెద్దలు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాలను

# విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య**



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 17):**
ఈ నెల 21 నుండి 26 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49 వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోఅంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈ నెల 21వ తేదీన హనుమకొండ లో అలాగే 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జరిగే 49 వ ఆవిర్భావ దినోత్సవాలను జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు. సంఘం వ్యవస్థాపకులు జె బీ రాజు 21 సెప్టెంబర్ 1976లో రిజిస్ట్రేషన్ చేయబడినదని ఇది 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఆయా శాఖల్లో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయని, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు నిమ్మల భద్రయ్య, ఉపాధ్యక్షులు బొచ్చు నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, ప్రధాన కార్యదర్శి బండారి అశోక్, నాయకులు బండారి బిక్షపతి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ప్రజాపరిపాలన దినోత్సవ సంబరాలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వెంకటాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గిరిబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాజు, పోలీస్ స్టేషన్ లో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీకాంత్,ప్రభుత్వ మైనారిటీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో,విద్యుత్ శాఖ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండలం లో పలు ప్రభుత్వ కార్యాలయ లలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





**రేగొండ (ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17:**
ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. వ్యవసాయ సహకార కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొట్ల మధుసూదన్,దాసరి లింగయ్య,మాజీ ఎంపీటీసీలు కేసి రెడ్డి ప్రతాపరెడ్డి,అయిలి శ్రీధర్ గౌడ్, మైస బిక్షపతి, నాయకులు మచ్చిక రవి, కడపక రవి, పిఏసిఎస్ కార్యదర్శి కోదూరు జగన్, సిబ్బంది సంతోష్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు. రేగొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. రేగొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాంప్రసాద్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రేగొండ తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత రావు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు.

## క్రీడలు ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి సమాజాభివృద్ధికి తోడ్పడతాయి

**-ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు**



మహాముత్తారం,సెప్టెంబర్ 17. ప్రజాజ్యోతిః
క్రీడలు ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి మరియు సమాజాభివృద్ధికి ఉపయోగపడతాయని -ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్డైరెక్టర్వెంకటేశ్వర్లుఅన్నారు. బుధవారంమహాముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమము మండల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... క్రీడలు ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి మరియు సమాజాభివృద్ధికి ఉపయోగపడతాయి అన్నారు. అలాగే విశిష్ట అతిథులుగా హాజరైన మండల తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు మానసికంగా ఉల్లాసంగా ఒత్తిడి తక్కువగా ఉండేలా చేస్తాయని, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి,సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయని గెలుపు, ఓటమి విలువను అలవర్చుకోవడం ద్వారా మనసు ధైర్యంగా మారుతుందన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడలు, చదువులో కూడా మెరుగైన ఫలితాలు కలిగిస్తాయని, పిల్లల్లో చురుకుదనం,ఏకాగ్రత పెంచుతుందని అన్నారు. అలాగే క్రీడోత్సవ కమిటీ క్రీడల నిర్వహణలో భాగంగా సభ అధ్యక్షులుగా మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...విజయం-ఓటమి,విలువలు, సహనం,క్రమశిక్షణ నాయకత్వం వంటి జీవిత నైపుణ్యాలులతోపాటు, ఆటలో భాగస్వామ్యం వల్ల పిల్లలు సృజనాత్మకతను, ఊహాశక్తిని అభివృద్ధి చేసుకుంటారన్నారు. బాలురు అండర్ 14 కబడ్డీ ప్రథమ ద్వితీయ స్థానాలు కబడ్డీ జడ్పిహెచ్ఎస్ మహా ముత్తారం ములుగుపల్లి. వాలీబాల్ ప్రథమ ద్వితీయ స్థానాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాముత్తారం, ఏ హెచ్ ఎస్ మాదారం కోకో ప్రథమ ద్వితీయ స్థానాలు జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం, ఏ హెచ్ ఎస్ మాదారం. అండర్ 17 బాలురు విభాగంలో కబడ్డీ ప్రథమ ద్వితీయ స్థానాలు జడ్పీహెచ్ఎస్ మహా ముత్తారం ములుగుపల్లి. వాలీబాల్ ప్రథమ ద్వితీయ స్థానాలు జడ్పిహెచ్ఎస్ మహాముత్తారం, ఏ హెచ్ ఎస్ మాదారం కోకో ప్రథమ ద్వితీయ స్థానాలు జెడ్పిహెచ్ఎస్ మహాముత్తారం, మోడల్ స్కూల్. ఈ క్రీడలలో బాలికల విభాగంలోవాలీబాల్ అండర్ 14 విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలు కేజీబీవీ మహాముత్తారం,మోడల్ స్కూల్ మహాముత్తారం కబడ్డీ ప్రథమ ద్వితీయ స్థానాలు కేజీబీవీ మహా ముత్తారం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములుగుపల్లి. కోకో ప్రథమ ద్వితీయ స్థానాలు కేజీబీవీ మహాముత్తారం, జడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి నిలిచాయి. అండర్ 17 బాలికల విభాగంలో కబడ్డీ ప్రథమ ద్వితీయ స్థానాలు కేజీబీ జడ్.పి. హెచ్.ఎస్ ములుగుపల్లి వాలీబాల్ ప్రథమ ద్వితీయ స్థానాలు మోడల్ స్కూల్ కేజీబీవీ కోకో ప్రథమ ద్వితీయ స్థానాలు కేజీబీవీమహాముత్తారం,జడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి. గెలుపొందిన ఆయా టీములను జిల్లా స్థాయికి పంపించబడుతుందని క్రీడల నిర్వహణకమిటీకన్వీనర్కొంకర జ్యోతి అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాస్థ నారీ స్వాశక్తి పరివార్ ప్రారంభం



ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 17):
మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చేసిన స్వాస్థ నారీ స్వశక్తి పరివార్ సరికొత్త కార్యక్రమాన్ని ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిని మానస,తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్,ఎంఈఓ కుమారస్వామి ముఖ్య అతిథులు గా హాజరైనారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టినటువంటిఈకార్యక్రమాన్నిమహిళలందరూసద్వినియోగించుకోవాలన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు అన్ని చోట్ల శిబిరాలు నిర్వహించ బడుతాయని తెలిపారు.ఈ 15 రోజులు ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందించబడతాయన్నారు. మహిళలు పలు వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యంగా బిపి ,షుగర్, క్యాన్సర్, రక్తహీనతలు, క్షయ వ్యాధి, సికిల్ సెల్ ఎనీమియా లాంటి మొదలైన వ్యాధులతో బాధపడుతున్నారని వారికి వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్స చేసి మందులు అందజేస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితోపాటు అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రేగొండలో ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17:
దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను రేగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.భారత దేశ రక్షకుడు,కర్మ యోగి ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు జిల్లా నాయకులతో పాటు మండల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి హాజరై మాట్లాడుతూ భారత దేశ 140 కోట్ల ప్రజలే తన కుటుంబంగా భావించి సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో ప్రపంచంలో భారత్ నీ అన్ని రంగాల్లో అగ్రస్థాయికి తీసుకువెళ్ళడమే ధ్యేయంగా కొనసాగుతున్న కర్మ యోగి ప్రధాని నరేంద్ర మోదీ 75 వ పుట్టిన రోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో నిర్వహించామన్నారు.ఇలాగే దేశాన్ని ముందుకు తడుపుతూ 2047 దిశగా సాగే మీ ప్రయాణంలో దేశ ప్రజలు అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు మెత్కుపెల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి,కూరాకుల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్ మండల నాయకులు సాదు దేవేందర్, సాంబ రెడ్డి, మామిడిశెట్టి రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు మాత శంకర్, బూత్ అధ్యక్షులు మాచెర్ల రఘు, చల్ల విక్రమ్,అంబటి రాజు, అనుము కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**-జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పైళ్ళ శాంతి కుమార్**



రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్17:
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ పేర్కొన్నారు.బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రేగొండ మండల సమితి ఆధ్వర్యంలో రూపిరెడ్డి పల్లె గ్రామంలో పంచగిరి చాందయ్య స్థూపం వద్ద పెంట రవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గుంటి చంద్రమౌళి స్థూపానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన వీరోచిత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ మాత్రం నైజాం నవాబ్ కబంద హస్తాల్లో ఉన్నటువంటి పరిస్థితి దాంతోపాటు నైజాం నవాబు తెలంగాణ ప్రాంతంలో రోజురోజుకు అరాచకాలకు అడ్డుకట్ట లేకుంటే పోయింది వారి సామంత రాజులు గ్రామాలలో విచక్షణ రహితంగా దాడులు చేయడం రైతుల వద్ద పన్నులు వసూలు చేయడం తెలంగాణ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది.నైజాం నవాబు నుండి ఈ దేశ స్వతంత్రంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయాలని కమ్యూనిస్టు నాయకులు రవి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగుదుం మోయుద్దిన్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది,ఆ పోరాటంలో భాగంగా లక్షలాదిమంది ప్రజలు నాయకులు నైజాం నవాబు ఆస్థానాల మీద దాడులు చేయడం జరిగింది,తెలంగాణ ప్రాంతంలో పదివేల గ్రామాలను నైజాం పాలన నుండి విముక్తి చేయడం జరిగింది,ఈ పోరాటంలో కమ్యూనిస్టులు 4000 మంది ప్రాణాలర్పించడం జరిగింది,ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ఉధృతంగా పోరాటం చేసిన పరిస్థితి కానీ ఈరోజు రాజకీయ లబ్ధి కోసం సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరిస్తున్నాయి కాబట్టి కమ్యూనిస్టులుగా మనం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకుపోవాలి మరియు ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురించాలి .ప్రభుత్వాలు రాబోయే తరాలకు ఈ చరిత్ర ను తెలియజేయాలి ఒకపక్క కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్సలైట్లు లేకుండా చేస్తామని నక్సలైట్లను అనేక ఇబ్బందులు పెట్టి చంపుతున్నారు,అసలు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదివాస గిరిజనుల హక్కులను వారి అడవి సంపదను బడా కార్పొరేట్ శక్తులకు అదానీ అంబానీలకు అప్పచెప్పాలని వ్యయంతో జరుగుతున్న మారణకాండ ఇది కాబట్టి నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి రావాలని ఈ తరుణంలో ఎర్ర జెండా బిడ్డలైన అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై బడుగు బలహీన వర్గాల పక్షాన ఆదివాస గిరిజన పక్షాన కలిసి ఒకే పార్టీకి ఉద్భవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు రాజేందర్,బొట్ల చంద్రమౌళి,నాగేల్లి బిక్షపతి,చక్రపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పై స్థాయి మరిచి విమర్శలు చేయడం మానుకోవాలి

**పదవులు కాపాడుకునేందుకే కాంగ్రెస్ మండల నాయకుల విమర్శ**

**అభివృద్ధి చేస్తే స్వాగతిస్తాం-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్**



రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబరు 17:
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మండల కాంగ్రెస్ నాయకులు స్థాయి మరిచి విమర్శలు చేయడం మానుకోవాలని రేగొండ మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ హెచ్చరించారు.బుధవారం రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు తమ పదవులు కాపాడుకునేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మెప్పు పొందేందుకు కనీస స్థాయి లేని నాయకులు విమర్శలు చేయడం పట్ల రాజేందర్ మండిపడ్డారు.భూపాలపల్లి నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర చేసిన అభివృద్ధి శంకుస్థాపన పనులకే తిరిగి శంకుస్థాపనలు చేయడం వారి అసమర్ధ కప్పిపుచ్చుకునేందుకేనని రాజేందర్ ఆరోపించారు.సమావేశంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పై బీఆర్ఎస్ కార్యకర్తలు అడిగే ప్రశ్నలకు దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ సవాల్ చేశారు.ఈ సందర్భంగా హింగె మహేందర్ మాట్లాడుతూ చెంచుపల్లికి గ్రామానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి కోటి 66లక్షల ఎస్ టి, ఎస్ డి ఎఫ్, నిధులు తీసుకొస్తే ఇప్పుడు ఎమ్మెల్యే సత్యనారాయణరావు మళ్ళీ శంకుస్థాపన చేశారనీ వారు ఎద్దేవ చేశారు.ఒకరు తెచ్చిన నిధులకు మళ్ళీ ఎలా శంకుస్థాపన చేస్తారని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే రమణారెడ్డి పై అవకులు చెవాకులు పేలుతున్నారని అన్నారు.ఓకే పనికి రెండు శిలాఫలకాలు ఏర్పాటు చేయడం విడ్డూరమని అన్నారు.జిల్లా కేంద్రంలో ఆసుపత్రి,మెడికల్ కాలేజి,కోటంచ గుడి కోసం 4ఎకరాలు కొనుగోలు చేసింది,ఫంక్షన్ హాల్,5గెస్ట్ హౌస్ లు నిర్మించింది రమణారెడ్డి హయాంలోనే అని అన్నారు.రమణారెడ్డి నీ విమర్శిస్తే నే కాంగ్రెస్ నాయకుల పదవులు ఉంటాయని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని,గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర పదవి కాలంలో అభివృద్ధి చెందిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో చేరి విమర్శలు చేయడం తగదని,అభివృద్ధి చేస్తే స్వాగతిస్తామని,ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రైతులను తీవ్రంగా సాగునీరు యూరియా అందించలేక నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. మరొక్కసారి మాజీ ఎమ్మెల్యే గండ్ర ను విమర్శిస్తే ఊరుకునేది లేదని,అభివృద్ధి చేస్తే స్వాగతిస్తామని వారు హి తువు పలికారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్,మాజీ కోటంచ చైర్మన్ కరుణాకర్ రెడ్డి,జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రా రెడ్డి,కేటీఆర్ సేన మండల అధ్యక్షులు ఎడ్ల అనుశ్ రెడ్డి, యూత్ నాయకులు బాణోతు వినోద్,రావుల రమేష్,కూనాడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ జాతీయజెండా ఎగరవేసినారు.అనంతరం దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలు బిజెపి శ్రేణులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లపంపిణీ చేశారు.నాగరాజుగౌడ్ మాట్లాడుతూ భారత్ సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రజల క్షేమమే ధ్యేయంగా అఖండ భారత్ నిర్మాణమే తన ఊపిరిగా భావిస్తూ విశ్రాంతిలేనినాయకుడిగాభారత్‌ప్రతిష్ఠతనుప్రపంచదేశాలనలుమ ూలల వ్యాపింప చేస్తున్నారు. మూడవసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలను చేపట్టి భారతదేశ రాజకీయ చరిత్రను తిరగరాసిన గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్,జిల్లా నాయకులు బట్టల మొగిలి,చిలుక మహేందర్,వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు,మంద వెంకటేష్,ఆరె అశోక్, బొడ్డు రాజేందర్, సుంకర రామ్మోహన్ రావు,దానవేన కుమార్,వెంకటేష్, రాజు,బీజేవైఎం మండల నాయకులు ఆవల అనిల్, అరుణ్ కుమార్, హరీష్ తదితరులుపాల్గొన్నారు.

# 17 సెప్టెంబర్.1948. ముమ్మాటికి విద్రోహ దినమే

## సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**టేకుమట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ :** 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో మూడు వేల గ్రామ రాజ్యాలను స్థాపించి పదిలక్షల ఎకరాల భూములను భూస్వాముల చెర నుండి విడిపించింది ఆ పోరాటంలో సుమారు నాలుగువేల మంది కమ్యూనిస్టు యోధులు ప్రజలు చనిపోయినారు అని సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు.ఈ క్రమంలో ఆనాటి నెహ్రూ పటేల్ సైన్యాలు ప్రజల విముక్తి పేరుతో హైదరాబాద్ సంస్థానం మీద దాడి చేసి ప్రజలు పోరాడి సాధించుకున్న పదిలక్షల భూములను మళ్లీ తిరిగి భూస్వాములకు అప్పజెప్పారు. పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులను ప్రజలను పాశవీకంగా హత్యచేశారు.జైలుపాలు చేయడమేకాకుండా మహిళలపై,అత్యాచారాలకు లెక్కలేదు. విలీనం కంటే ముందు రజాకార్ల.భూస్వాముల చేతుల్లో జరిగిన హత్యలుఅత్యాచారాల సంఖ్య కంటే విలీనం తర్వాత భారత యూనియన్ సైన్యాల చేతిలో జరిగిన హత్యలుఅత్యాచారాల సంఖ్య ఎక్కువగా ఉండడంగమనహర్ధం! ఈ మహోద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఆనాడు అసలే లేదు ఏదైనా ఉంది అంటే అది భూస్వాములకు రజాకార్లకు సహకరిస్తూప్రజలకు ఉద్యమానికి ద్రోహం చేసిన చరిత్ర ఆర్ఎస్ఎస్%=హా% వారిది!ఆ విధంగా ప్రజా పోరాటాలతో విముక్తి దిశకు చేరుకున్న ఈ మహోద్యమాన్ని.17 సెప్టెంబర్.1948 "పోలో ఆపరేషన్" పేరుతో నెహ్రూపటేల్ సైన్యాలు దాడి చేసి నెహ్రూపటేల్ సైన్యాలు దాడిచేసిప్రజలత్యాగాల ఉద్యమాలను అణిసి వేసిన రోజు విలీన దినమౌతుందా? కాదు ముమ్మాటికీ అది దగాపడ్డ తెలంగాణ చరిత్ర సాక్షిగా విలీనం పేరుతో కనిపించే విద్రోహ దినమే అవుతుంది!అని అన్నారు.

# బాధితున్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ



**టేకుమట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య ఇటీవల కాలుజారి పడడంతో నడుముకు దెబ్బ తగిలి నడుము బొక్క ప్యాక్చర్ కావడంతో హాస్పిటల్ లోవైద్యంచేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు ఇంటికి వెళ్లి పరమార్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చినారు.వారివెంట మండల రాజేందర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్,అంబేద్కర్ జిల్లా నాయకులు మారేపల్లి కొమురయ్య, మచ్చ రాములు, కొల్లురినాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు దానం చేసిన పల్నాటి లిఖిత



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామానికి చెందిన పల్నాటి లిఖిత భర్త పల్లాటి కరుణాకర్ తమ మూడునెలల పాప వేదాన్యకు తల్లిపాలు తగినంతగా అందించిన అనంతరం, మిగిలిన పాలను పాల స్టోరేజ్ బ్యాగుల్లో భద్రంగా నిల్వ చేసి, హనుమకొండలోని ప్రభుత్వ మాతృశిశు సంరక్షణ కేంద్రం కు 7 లీటర్ల తల్లిపాలు దానం చేశారు.గతం లో 4 లీటర్ల తల్లిపాలు ఇదే ఆసుపత్రికి డొనేట్ చేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అలాగే లిఖిత తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిపాలు దానం చేయడం ద్వారా, పలు కారణాల వల్ల తల్లిపాలు అందని శిశువులకు అవసరమైన పోషణను అందించగలుగుతారు.పల్నాటి లిఖిత ఈ మానవీయ చర్య, ఇతర తల్లులకు స్ఫూర్తినిచ్చే విధంగా నిలుస్తుంది. తల్లిపాల దానం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇది ఎంతగా అవసరమో ఈ ఉదాహరణ బాగా చూపిస్తుంది.ఈ కార్యక్రమం, ప్రతి తల్లికి శిశువు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఒక మంచి ప్రేరణగా నిలుస్తుంది.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**టేకుమట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా టేకుమట్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ అధికారి బాబురావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పనస అనిత,ఎంపీఓ సురేష్, సీనియర్ అసిస్టెంట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,వంగ నరేష్,కొలుగూరి అనిల్,దాసరి కుమార్, పంచాయతీ కార్యదర్శి అడగాని సాంబశివరావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు




**మహాముత్తారం, సెప్టెంబర్ 17. ప్రజాజ్యోతి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి నాయకులు ములుగుపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణ చందర్ ఉపాధ్యక్షులు సడవలి రావు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రఫీ కార్యదర్శి ఐతు అనిల్ రెడ్డి సీనియర్ నాయకులు నవీన్ నాయక్ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం




**వెంకటాపురం,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రాజకీయ పార్టీలు,ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించారు.రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దారు వేణుగోపాల్,మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,గ్రామపంచాయతీ కార్యాల యాల్లో కార్యదర్శులు,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇలా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## ఈనెల 19న జాబుమేళా కు ఇంటర్వ్యూలు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతీ యువకులకు కిమ్స్ ఫౌండేషన్, రిసెర్స్ సెంటర్లో 60 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి బుధవారం తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్స్, హాస్పిటల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ గా హైదరాబాదులో పనిచేయవలసి ఉంటుందని, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు గా పేర్కొన్నారు. 18 నుండి 30 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని 14 వేల నుండి 17వేల వరకు వేతనం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత యువకులు ఈ నెల 19వ తేదీన ఉదయం 10:30 గంటలకు తమ విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో కలెక్టర్ కార్యాలయం జనగామలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు. ఇతర వివరములకు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జె.గీత మొబైల్ నెంబర్ 7995430401 ని సంప్రదించా లన్నారు.

## యూరియా కొరత లేదు

### సాగుకు సరిపడా నిలవలు

**కృతిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు**

**గ్రామ, మండల స్థాయి అధికారులు సమన్వయము గా పని చేయాలి**

**ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో సాగుకి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. యూరియా సరఫరా మీద వ్యవసాయ శాఖ, ఎంపీడీఓ, ఎంపీవో, సూపరవైజర్ అధికారులతో బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో కలిసి ఇంచార్జ్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో మొత్తం 5700 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఈ మొదటి రెండు వారాల్లో 3468 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కేంద్రాలకు మాత్రమే కాకుండా, రైతులకి కూడా సరఫరా అయ్యిందన్నారు. మొత్తం అవసరానికి సమానంగా సరఫరా జరుగగా, రైతులు ఆ యూరియాను సకాలంలో కొనుగోలు చేసి వినియోగించుకున్నారన్నారు ఈ విధంగా యూరియా విక్రయాలు సజావుగా సాగడం వల్ల రైతులు ఎరువుల కొరత అనే సమస్యను ఎక్కడా ఎదుర్కోలేదని రైతుల పొలాల్లో సాగు పనులు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మండలాల్లో 72 ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా యూరియా పంపిణీ సమర్థవంతంగా జరుగుతోందని, ప్రతి గ్రామానికి సమీపంలోని ఏజెన్సీల వద్ద ఎరువుల నిల్వలు ఉంచడం ద్వారా, రైతులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ అవసరాన్ని తీర్చుకుంటున్నారన్నారు. ప్రతి రోజు రెగ్యులర్గా యూరియా లారీలు జిల్లా కేంద్రాలకు చేరుతూ ఉండటం వలన రాబోయే వారాల్లో కూడా ఎరువుల కొరత లేకుండా రైతులకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేటాయించిన ప్రభుత్వ ఏజెన్సీల వద్ద యూరియా సరఫరా కొనసాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో కూడా సమయానికి తగినంత నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు. యూరియా సరఫరా సజావుగా సాగేందుకు సూపరవైజర్ లుగా నియామకం అయిన అధికారులు గ్రామ, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, పోలీస్ రెవిన్యూ అధికారులు సమన్వయము గా పని చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. కేటాయించిన కేంద్రాలను సూపరవైజర్ లు ప్రతీ రోజు విజిట్ చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడ కృతిమ యూరియా కొరత రాకుండా చూస్తూ యూరియా సరఫరా సజావుగా జరిగేలా బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### సివిల్ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 17:** అఖండ భారత నిర్మాణమే లక్ష్యంగా భరతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న కారణజన్ముడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను భాజాపా శ్రేణులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బుర్ర వెంకటేష్ గౌడ్ స్థానిక సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ 75 సంవత్సరాల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి, గాంధీల కుటుంబాన్ని గాంధీలుగా మార్చుకుని చలామణి అవుతున్న వారి రాజకీయ పుటలను పెకిలించి భరతమాత ముద్దుబిడ్డగా..140 కోట్ల మంది భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా ఎదిగి రాజకీయ జీవితాన్ని మార్చిన అపర చాణక్యుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. 2012లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలను చేపట్టినప్పటి నుండి భారత్ సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రజల క్షేమమే ధ్యేయంగా అఖండ భారత్ నిర్మాణమే తన ఊపిరిగా భావిస్తూ విశ్రాంతి లేని నాయకుడిగా ఒక యువకుడి వలె రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ భారత్ ప్రతిష్టతను ప్రపంచ దేశాల నలుమూలల వ్యాపింప చేస్తూ దిగ్విజయంగా మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ దేశ చరిత్రను తిరగరాశాడన్నారు. 17 సెప్టెంబర్ 1950 న వాద్ నగర్ మహసానా (గుజరాత్)లో హీరాబెన్-దామోదర్ దాస్ ముల్చన్ దాస్ లకు మూడవ సంతానంగా జన్మించిన ఆయన రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడని, 1987లో భారతీయ జనతా పార్టీలో చేరిన ఆయన 1995లో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శిగా, 1998లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 2001లో కేశుభాయ్ పటేల్ స్థానంలో తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఆయన అనంతరం 2002, 2007, 2012 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేశాడన్నారు. అనంతరం 2014లో భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన ఆయన..దేశంలో తిరుగులేని నాయకునిగా ఎదిగాడని, అనంతరం 2019, 2024లో సైతం భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి భారతదేశ రాజకీయ చరిత్రను తిరగరాసిన గొప్ప నవ యువ నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య సుద్దాల వెంకటరాజ వీరు గజనాల రవీందర్ గుండ సురేష్ మండల ప్రధాన కార్యదర్శి మేడం శ్రీకాంత్ చింతల రాజేందర్ నల్ల శ్రీనివాస్ రెడ్డి గోపగాని స్వామి అశోక్ చారి చెన్నవేని సంపత్ వీరస్వామి వివేక్ కదం రాజు సూర శ్రీకాంత్ కేంసారపు ప్రభాకర్ వల్లాల ప్రవీణ్ సాదా సదానందం శ్రీహరి బుర్ర తిరుపతి కత్తుల ఐలయ్య గొప్పగాని రాజు మాదారం రాజు ప్రభాకర్ మార్తా అశోక్ సారంగపని తీగల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ను సూపర్ పవర్ గా మార్చడమే మోదీ లక్ష్యం

**దేశ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ప్రధాని లక్ష్యం**

**ప్రధాని జన్మదినం సందర్భంగా నేటి నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు**

**బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**పలుచోట్ల రక్తదాన శిబిరాల నిర్వహణ**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** భారతదేశాన్ని సూపర్ పవర్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందరమే లక్ష్యంగా, ముఖ్యంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఇందులో భాగంగానే అమెరికా ఎంత ఒత్తిడి చేసినా రైతుకు నష్టం కలిగించే పరికరాలను దిగుమతి చేసుకునేందుకు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. దీంతో కక్ష కట్టిన అమెరికా ఇండియాపై ఎన్ని టారీఫ్ లు విధించినా భయపడకుండా రైతు క్షేమం కోసం పాటుపడుతున్నారని వివరించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నేటి నుంచి గాంధీ జయంతి లాల్, బహదూర్ శాస్త్రి జయంతి ఆయన అక్టోబర్ 2 వరకు సేవాపక్ష కార్యక్రమాలను జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, కొంతం సంగీత్ ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీజేపీ నేతలు బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానానికి యువత ముందుకు రావడం ఆనందంగా ఉందని రవికుమార్ వెల్లడించారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను నరేంద్ర మోదీ ప్రపంచానికి చాటుతూ, దేశ గొప్పతనాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు వస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో పూర్తిగా గల్లంతు అవుతుందన్న భయంతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించకుండా కుంటి సాకులతో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినా అధిక సీట్లను బిజెపి గెలుచుకోవడం ఖాయమని గంట రవి స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం సిగ్గుచేటని రవికుమార్ ధ్వజమెత్తారు. సర్కారు చేతగాని తనంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డుపై పడిందని ఆరోపించారు. బకాయిలు చెల్లించకుంటే కళాశాలలను బంద్ చేస్తామని కళాశాలల యాజమాన్యాలు హెచ్చరిస్తున్నా డబ్బులు లేవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గంనకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు నడిపిన రైతాంగ సాయుధపోరాటమే

## -భారతదేశంలో తెలంగాణ సంస్థానం విలీనం

## -సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి కమ్యూనిస్టుల అసమాన ధైర్యసాహసాలతో నడిపిన రైతాంగ సాయుధపోరాటమే ప్రధాన కారణమని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ, నిజాం ఉస్మాన్ అలీఖాన్ తన సేనాధిపతి ఖాసీం రజ్వీ, స్థానిక భూస్వాములు, దేశ్‌ముఖ్‌లతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలపై వెట్టి విధింపులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన నేపథ్యంలో, చిట్యాల ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య వంటి నేతల త్యాగాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దావానలంలా వ్యాపించిందని చెప్పారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది రైతులు త్యాగం చేయగా, పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, పదివేలమంది కమ్యూనిస్టులు జైలుపాలయ్యారని వివరించారు.ప్రపంచ యుద్ధం అనంతరం బ్రిటన్ దాస్య పాలన కుదేలుకావడం, సోవియట్ యూనియన్ విజయాలతో ప్రపంచవ్యాప్తంగా విముక్తి ఉద్యమాలు ఉద్భవించడం కూడా ఈ పోరాటానికి బలంగా దోహదం చేసిందని అన్నారు. 1946 నుంచి 1951 వరకు సాగిన ఈ నిరంతర పోరాటమే తెలంగాణ విలీనం సాధ్యమయ్యేలా



చేసిందని కుమారస్వామి భావవ్యక్తం చేశారు. అయితే పల్లెలనుంచి వెళ్లిపోయిన దొరలు, భూస్వాములు తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ సైన్యాలతో గ్రామాల్లోకి ప్రవేశించి మారణహోమం సృష్టించారని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీలు ఆ దొరల వారసత్వమేనని, రూపాలు మారినా అణచివేత, పరోక్ష దోపిడి మాత్రం మారలేదని అన్నారు. ప్రజాస్వామ్యం పేరుతో డబ్బు, మద్యం పంచి ప్రజాసంపద లూటీ చేస్తున్నారని విమర్శించారు. సమాజంలో మార్పు కోసం యువత, ప్రజలు నాటి రైతాంగ పోరాట స్ఫూర్తిని స్వీకరించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొద్దుల నరసయ్య, జక్కుల నరసింహస్వామి, దిండు భరత్, కోల లింగయ్య, గాజుల రాజేందర్, ఒడ్డాల కుమారస్వామి, చింత వెంకన్న, గాజుల రాజమౌళి, గొర్రె రమేష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కలక్టరేట్ లో ఘనంగా భగవాన్ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వము జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అద్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేశ్ కుమార్ , జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెన్షా లోమ్ లు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతిని అధికారులు, సంఘనాయకులతో సభకు జ్యోతిప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విశ్వకర్మ దైవిక శిల్పి అని, దేవతల కోసం ఆయుధాలు, నగరాలు, రధాలను సృష్టించిన సృజనాత్మకత వ్యక్తి అని, చేతి వృత్తుల ప్రాచుర్యంలోకి తేవాలని, శ్రేయస్సు కోసం పనిముట్లు, యంత్రాలు తయారు చేసి కళాకారుల ప్రాముఖ్యత గుర్తించేందుకు పాటుబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పి సి.ఇ.ఒ మాధురీ షా, డి.సి.పి రాజమహేంద్ర నాయక్, ఎ.ఎస్.పి పండేరి చేతన్ నితిన్, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అద్యక్షుడు రామేశ్వరచారి , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కుల మహిళాసంఘం ఉపాధ్యక్షులు గంగాభవాని , జనగామ పట్టణ వడ్రంగి సంఘం అద్యక్షులు



సాంబయ్య, జనగామ పట్టణ కార్పెంటర్స్ సంఘం ఉపాధ్యకులు సిద్దిరాములు, జిల్లా ఎ.ఎం.సి చైర్మన్ శివరాజ్ యాదవ్ , జిల్లా గౌడసంఘం (కే.జి.కే.ఎస్) ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్య , జిల్లాకురుమ సంఘం ప్రధానకార్యదర్శి జాయమల్లేశం, జిల్లా రజక వృత్తిదారుల సంఘం అద్యక్షులు ఎద్నూరి మదార్, రాష్ట్ర వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రిదుర్గయ్య , జిల్లా దిశాకమిటి మెంబర్ బి. శ్రీనివాస్ , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు, రవీందర్ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**వాజేడు, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** వాజేడు మండలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘణంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మోడీకి శుభాకాంక్షలు తెలియజేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నటువంటి పేషెంట్స్ కి పండ్లను పంపిణి చేశారు. అలాగే వైద్యశాలలో ఉన్న పేషెంట్స్ కి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ధైర్యంగా ఉండాలని పలు సూచనలు చేశారు. అనంతరం మండల ఎంపీడీఓ కార్యాలయంలోని ఉద్యోగస్తులకు, మండల తహసిల్దార్ కార్యాలయంలోని ఉద్యోగస్తులకు, ఎస్బిఐ బ్యాంక్ ఉద్యోగస్తులకు, ఆయా కార్యాలయాలకు వచ్చిన రైతులకు, తదితరులకు పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సాగి సీతారామరాజు,



బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సంద్ర సోమరాజు, తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, చిటమట చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

## - స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు ప్రారంభం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా వర్చువల్ గా బుధవారం స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మరియు డాక్టర్ కిషోర్ కుమార్ నగరంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. వరంగల్ లో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమం విజయవంతంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమ అమలు జరుగుతుందని తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలతో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రంలోని మహిళలకు 15 రోజుల పాటు నిర్దేశించిన ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు, రక్త దాన శిబిరం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యుక్త వయస్సు అమ్మాయిలకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థినులకు రక్తహీనత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపినారు. 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై మహిళలకు తెలియజేయాలని, ఇందుకు విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది అని సూచించారు. జిల్లాలో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా , స్పెషలిస్ట్ వైద్యులను సమీకరించుకొని ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ ల సహకారంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ విభాగాలు తమ యొక్క సహకారం అందించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి ఆరోగ్య సమస్యలను తెలియజేసి పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని తెలిపినారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంజీఎం సూపరిండెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, రాజమణి జిల్లా సంక్షేమ అధికారిని, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ వైద్యాధికారులు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్టు లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్టు లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. సెప్టెంబర్ 17 వ రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం అధికారికంగా జరుపడం హర్షించే విషయం అన్నారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు, మార్కెట్టు సిబ్బంది పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**వాజేడు, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చింతూరు గ్రామపంచాయతీ పరిధిలోగల గెర్రగూడెం, చింతూరు గ్రామాలలో 50 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ మంజూరు చేయించిన సీసీ రోడ్లకు(నిర్మాణానికి) వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి ప్రసాద్ రాజు, వాజేడునాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ లు బుధవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లు ప్రత్యేక చొరవ తీసుకుని 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించడం ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. వాజేడు మండలానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధం కృష్ణ, గుడ్డేటి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖను కలిసిన శామంతుల శ్రీనివాస్



**వరంగల్ సిటీ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతిః** వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్, వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ కు చెందిన శామంతుల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మంత్రిని వారి నివాసంలో కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి శామంతుల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఆశీర్వాదం అందజేశారు. శ్రీనివాస్ వెంట శివనగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**హన్మకొండ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి



దేవాలయం వద్ద బుధవారం రోజున శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ అధ్యక్షులు మారేజ్ సదానందాచారి కార్యదర్శి జల్లపల్లి పెంటయ్య చారి తెలియజేశారు. ఈ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ పూజా కార్యక్రమాలు గుటోజు కేదారేశ్వర చారి శిష్య బృందంచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆర్గనైజర్ కార్యదర్శి సుగ్రీవ చారి, సిద్ధోజు విద్యాసాగర్, కడార్ల శంకరాచారి, కడార్ల పరమేశ్వర్ అలాగే స్వయం సేవకులు వెలిశోజు శ్రీనివాసాచారి, గన్నోజు మహేందర్, పిడిశోజు ఉమేష్, బలాపురం కోటిలింగా చారి, డి సర్వేశం, సిద్దోజు హరినాథ్, ఆకుల వీరమల్లు వీరందరూ ఎంతో శ్రమ గుర్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మరేజ్ సదానంద చారి పుట్టినరోజు కావడంతో పలువురు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వీరందరికీ ప్రధాన కార్యదర్శి సుగ్రీవా చారి అభినందనలు తెలియజేశారు.

# నల్లబెల్లి మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## -జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధికారులు



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, పోలీస్ స్టేషన్లో ఎస్సై వడిచర్ల గోవర్ధన్., ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పసరగొండ రవి , ఎం.ఆర్.సి లో ఎం ఈ ఓ అనురాధ , మహిళా సమాఖ్యలో ఏటీఎం సుధాకర్ , గ్రంథాలయంలో లక్ష్మీనారాయణ ,మేడిపల్లి-నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ ఆచార్య,డాక్టర్ జ్యోతి , ఎంపీపీ ఎస్ .పాఠశాలలో హెచ్ఎం లడే రవీందర్, రైతు వేదికలో ఏవో రజిత బన్న, పంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి ధర్మేందర్ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా రజాకార్ల అణచివేతకు ముగింపు పలికి తెలంగాణ భారత సమాఖ్యలో విలీనం జరిగిన ఘనతను ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అమరుల పోరాటాలను స్మరించి నివాళులు అర్పించారు.ప్రజా పాలన దినోత్సవం ద్వారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే అమర వీరులను గుర్తుచేసుకోవడం, వారి పోరాట స్ఫూర్తిని కొత్తతరం యువతకు చాటి చెప్పడం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ**

**- నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి**





**వరంగల్ సిటీ, సెప్టెంబర్17 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రముఖ పండుగలైన బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట రంగలీల మైదానం వద్ద సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ల సన్నాహక సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైనగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలిసి సమీక్షించి సమర్థ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, కలరింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్, సౌండ్ సిస్టమ్, పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. మహిళ సంఘాలచే ఫుడ్ స్టాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఒక జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారని, ఈ నెల 21న వెయ్యి స్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న సంబరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని, లైటింగ్, డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని, నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.నగర పోలీస్ కమిషనర్ సందర్భంగా ప్రీత్ సింగ్ మాట్లాడుతూ దసరా వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం, పార్కింగ్, సిసి కెమెరాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సలీమా, డిఆర్ ఓ విజయలక్ష్మి, పోలీస్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఏఎస్పీ శుభం ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్, డిడబ్ల్యూ ఓ, ఎస్సీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, రెవెన్యూ తదితర ఇతర శాఖల అధికారులు, కార్పొరేటర్ ప్రవీణ్, ఉర్సు కరీమాబాద్, కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు నాగపురి సంజయ్ కుమార్, మెడిది మధుసూదన్, రాంమూర్తి, భాస్కర్, సందీప్, బయ్యా స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

**స్వాగతం పలికిన ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా విచ్చేయగా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) బెన్న లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించిన అనంతరం, ముఖ్య అతిధి తో పాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ,జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవో అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు. వేడుకల అనంతరం బుధవారం నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవ 2025 లో



భాగంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య,ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫోటో లు దిగి స్వచ్ఛతాయే మన నినాదం, ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సంఘం నాయకులు కోరారు. బుధవారం ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం కామెర లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం కారంచేడు, చుండూరు, వేంపేట లో జరిగిన దళితులపై దాడులకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి బలహీన వర్గాల



ప్రజలకు సంఘం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ నెల 21న హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు యాత్ర ఉంటుందని అనంతరం ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తారని అంబేద్కర్ వాదులు యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు సాతూరి చంద్రమౌళి, కదారి మురళి, గొర్రె దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**తెలంగాణ విమోచన దినోత్సవం జెండా ఆవిష్కరణ**

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని బీజేపీ రక్తదాన శిబిరం**

**రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం**

**మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో**



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.మోడీ సాధారణ టీ అమ్మే బాలుడి నుండి దేశ ప్రధానిగా ఎదగడం ఆయన కష్టపడి పనిచేయడం, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనం అన్నారు.దేశ అభివృద్ధికి మోడీ తీసుకొచ్చిన డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా,ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు.మోడీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా దినంగా జరుపుకోవడం గొప్ప విషయమని, రక్తదానం అనేది ప్రాణదానం అనే భావనతో ఈ శిబిరం ఏర్పాటు చేశామని వివరించారు.రక్తదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, ఇది మోడీ నిజమైన బహుమానం అవుతుందని అన్నారు. చివరగా మోడీ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మతో ఉండి దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ జెండా ఎగురవేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం దగ్గర ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే, సంతాజీ జాతీయ జెండా ఎగురవేశారు.ఆయన తోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అశోక్, మార్కెట్ సిబ్బంది శ్రీనివాస్, జయపాల్, శ్రీపతి రాజు సుకినే రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ బొల్లెపోగు, రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్, గోలి రాజేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, హింగే, శ్రీకాంత్, సుకినే శివాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.



# హసన్‌పర్తిలో భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**హసన్‌పర్తి, సెప్టెంబర్-17(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హసన్‌పర్తి మెయిన్ సెంటర్‌లో మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారుపెల్లి రామచంద్రరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన చారిత్రాత్మక రోజు. ఈ రోజు తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన పుణ్యదినం. భారతీయ జనతా పార్టీ ప్రతీ సంవత్సరం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ, వీరుల త్యాగాలను గుర్తు చేస్తుంది," అని అన్నారు.అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా హసన్‌పర్తి శ్రీ శివ రచన నర్సింగ్ హోమ్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు, మాజీ ఎంపీటీసీ పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి చల్లగుండ ప్రభాకర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు మేకల హరిశంకర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోయడ రాజు, చల్వూరి శంకర్, ఉపాధ్యక్షులు గోడిశాల మమత, భోగి సుజాత, తోకల రఘుపాల్ రెడ్డి, బలగని రవీందర్ గౌడ్, కార్యదర్శులు దాది మధుసూదన్, దాట్ల సునీల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంట సత్యం, మట్టెడ సుమన్, ఆర్మీ శ్రీనివాస్, సురేందర్, అశోక్, కందుకూరి శ్రీకాంత్, ఇమ్మడి కరుణాకర్, మహిళా మోర్చా నాయకులు పబ్బు ఉమా, బూత్ అధ్యక్షులు పింగిలి ఉమారెడ్డి, యాటకాల రమేష్, బత్తిని సుమన్, మోడం రమేష్, అశోక్, చొక్కం మహేందర్, బీజేవైఎం నాయకులు నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ యాదవ్.

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా కోతులనడుమ గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా సమాచారం హక్కు చట్టం ద్వారా తన వంతు కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సతీష్ వై. సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## హసన్‌పర్తి మండలంలో ప్రజా పాలన దినోత్సవం



**హసన్‌పర్తి, సెప్టెంబర్-17(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో జెండా పండుగ జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, “1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించినా, తెలంగాణ నిజాం పాలనలోనే మగ్గిపోయింది. అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సైనిక చర్య జరిపి నిజాం పాలనను కూలదోసి తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే తెలంగాణకు నిజమైన స్వేచ్ఛ లభించింది,” అని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో గత పాలనలో కేసీఆర్ నిరంకుశ పాలనను తెలంగాణ ప్రజలు ముగించి, ప్రజా పాలనను సాధించుకున్న సందర్భంగా ఈ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల బీసీ అధ్యక్షులు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అన్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కమూడి మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన చల్లా జ్యోతి



**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ గొర్రె స్రవంతి రాజు దంపతుల కుమార్తె చిరంజీవి హాసిని నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారి సతీమణి చల్లా జ్యోతి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళులర్పించిన గంట కళావతి

**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో అమరవీరుల మైదానంలో అమరవీరులకు నివాళులర్పించిన పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల విప్లవాలకు పురిటి గడ్డ అని పేర్కొన్నారు. రజాకార్ల అకృత్యాలను ఎదిరించి నిలబడ్డ మన అమరుల వీరత్వాన్ని మనం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరులకు గుర్తింపుగా పరకాలలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తగిన గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఈర్ల పాప, మహిళ పట్టణ కార్యదర్శి సాంబరాజు జ్యోతి, గుడెల్లి రజిత, అంబీర ఉమ, దాసరి పద్మ, కరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**శాయంపేట సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :** బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది ప్రతి ఒక్క తెలుగు వ్యక్తికి గర్వకారణం. నిజాం పాలనలో బానిస సంకెళ్ళకు బందీ అయిన తెలంగాణ ప్రజలకు 1948 సెప్టెంబర్ 17వ తేదీ నాడు స్వేచ్ఛ లభించింది అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి ధైర్యసాహసాల ఫలితంగానే తెలంగాణా విముక్తి సాధ్యమైంది. ఈ చారిత్రక దినాన్ని ప్రతి పౌరుడు జ్ఞాపకం చేసుకోవాలన్నారు. తెలంగాణలో ప్రజల పోరాటం, చాకలి ఐలమ్మ వంటి వీరమహిళల త్యాగాలు, రైతాంగ పోరాటం %-% ఇవన్నీ ఈ దినోత్సవానికి ప్రేరణలుగా నిలిచాయి అన్నారు. భవిష్యత్తు తరాలకు ఈ చరిత్రను చేరవేయడం మనందరి బాధ్యత, భారతీయ జనతా పార్టీ తెలంగాణలో నిజమైన ప్రజా పరిపాలనను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తుంది. విలువలను కాపాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి,



మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, సీనియర్ నాయకులు, బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, గంగుల రమణారెడ్డి, గడ్డం రమేష్, ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ, మంద సురేష్ యువ మోర్చా జిల్లా నాయకులు లడ్డు శివ, కొత్తపెల్లి శ్రీకాంత్,, మండల ఉపాధ్యక్షులు, పోల్ మహేందర్, కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి, మేకల సుమన్, జొన్నత్తుల జీవన్ రెడ్డి, మండల కోశాధికారి, కుక్కల మహేష్, భూత్ అధ్యక్షులు,బాసాని నవీన్, పున్నం సాంబయ్య, కోడెపాక సంజీవరావు, గొండ శ్రీను, కొంగరి సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి,శివకుమార్, బత్తుల రవి, నూటంకి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరు పాటుపడాలి

**- కెయు ఈసీ సభ్యురాలు డా.కె. అనిత రెడ్డి**

**హసన్ పర్తి, సెప్టెంబర్-17(ప్రజాజ్యోతి):** యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా, సమాజంలో మార్పుకు నాంది పలకాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్-డబ్ల్యూ) వరంగల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం మంగళవారం సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ కెయు ఈసీ సభ్యురాలు, సామాజిక కార్యకర్త డాక్టర్ కె. అనితా రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథులుగా కేర్ అండ్ క్యూర్ సంస్థ వ్యవస్థాపక సభ్యుడు డాక్టర్ ఆచార్య రవికుమార్ వేలదండి, కె.యు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ. రవికుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ అనితరెడ్డి మాట్లాడుతూ, “డ్రగ్స్‌కు నో చెప్పండి. నేను ముఖ్య అతిథిగా కాదు, తల్లిగా మీ ముందు నిలబడ్డాను. మాదకద్రవ్యాల వలన కొంతమంది యువత మానవ అక్రమ రవాణా, వేశ్యావృత్తి వంటి దారుణ పరిణామాలకు గురవుతున్నారు. విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రులతో పంచుకోవాలి. మీరే మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటానికి నిజమైన శక్తి” అని పిలుపునిచ్చారు. కె యు పోలీసుస్టేషన్ ఎస్ హెచ్ ఓ. రవికుమార్ మాట్లాడుతూ, “మీ వ్యక్తిత్వం మీ విద్యతో సమానంగా ముఖ్యమైనది. యువత మాదకద్రవ్యాల బానిసత్వానికి లోనుకాకుండా, మాదకద్రవ్యాలు వాడుతున్నవారిని అడ్డుకోవాలి. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన బలంగా మారాలి” అని




సూచించారు. డాక్టర్ రవికుమార్ వేలదండి మాట్లాడుతూ, యువత క్రమశిక్షణ, శారీరక శ్రేయస్సుతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. “మాదకద్రవ్యాల వ్యతిరేక మిషన్‌లో యువతే ప్రధాన శక్తి” అని చెప్పారు. అనంతరం విద్యార్థులు సామూహికంగా మాదకద్రవ్యాలు వాడబోమని ప్రతిజ్ఞ చేశారు. కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు సృజనాత్మకతను చంపుతాయని, యువత నిర్మాణాత్మక టెక్నాలజీలతో దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, సభ్యులు డాక్టర్ పి. నాగార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. సతీష్ చంద్ర, పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌరుల పాలనకు పునాది వేసిన చారిత్రక రోజు

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 తేదీ తెలంగాణ చరిత్రలో మైలురాయి. నాటి నిస్సహాయతను అధిగమించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిపాలనకు బాటలు వేసిన రోజుగా ఈ దినాన్ని గుర్తించాలి. నిజాం పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు చేసిన త్యాగాలను ఈ తరాలు



మరిచిపోకూడదు. యువతకు ఈ చరిత్రను స్ఫూర్తిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి**





**దామెర, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి సూచించారు. బుధవారం ఒగ్లాపూర్ లోని ఎస్సిఐటి ప్రాంగణంలో కొనసాగుతున్న మైనారిటీ పాఠశాల, జ్యోతిరావు పూలే హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాలను పరిశీలించారు. అనంతరం వైద్య పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తో పాటు గిర్దావార్ సంపత్ రావు, ఒగ్లాపూర్ జిపివో హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**మోదీ 75వ జన్మదిన వేడుకలు**



**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పరకాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ శాఖ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించగా, అనంతరం అమరధామంలో అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్, డా. పెసరు విజయచందర్ రెడ్డి, కొండేటి శ్రీధర్, ఎడ్ల అశోక్ రెడ్డి హాజరై విజయవంతం చేశారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పరకాల కూరగాయల మార్కెట్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేఘనాథ్, జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, పరకాల పట్టణం ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు ఎర్ర రామన్న, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య బిజెపి నాయకులు కుక్కల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండ కలెక్టరేట్ లో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమకొండ అదాలత్ కూడలిలో ఉన్న అమరవీరుల విగ్రహానికి ప్రజా ప్రతినిధులతో కలిసి నివాళులు అర్పించారు. **కుడా చైర్మన్‌గా విజయవంతం.** కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుడా చైర్మన్‌గా తన భాధ్యతలను విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంవత్సర కాలంలో చేపట్టిన ప్రగతి నివేదిక రిపోర్ట్ ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలకు అందించారు.

# బీఆర్ఎస్ నేతల ప్రవర్తన సిగ్గుచేటు

**దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి.**

**బీజేపీతో లోపాయికారి ఒప్పందాలు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ కు బుద్ధి చెప్తారు.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** బుధవారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం కోల్పోయిన తరువాత బి ఆర్ ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవండి అని సవాల్ విసిరారు. మా ప్రభుత్వం పై ప్రత్యక్ష పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని విమర్శించి దిగజారకండి అని అన్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల తెలంగాణ ప్రజలు ఒక్క సీటు రాకుండా బిఆర్ఎస్ ను బొంద పెట్టిన బుద్ధి మారలేదని, వీరి వ్యవహార శైలి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిఆర్ఎస్ గెలవదు అన్నారు.

# పరకాల గడ్డ అమరుల త్యాగాలకు ప్రతీక

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కేంద్రంలోని



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. నిజాం పాలన నుండి విముక్తి పొందడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమమే లక్ష్యమని, సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 75వ జన్మదిన వేడుకలు

**పరకాల, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో బుధవారం



భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని 40 అధ్యక్షుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్, కానుగుల గోపి, బెజ్జంకి కర్ణాకర్, శంకరచార చారి, కృష్ణ, నర్సింహ, రాజు, భరత్, రమేష్, మొగిలి, విక్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం...... ప్రజాపాలన సంబరాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఎందరో మేధావుల ప్రాణత్యాగం, విద్యార్థుల బలిదానం, ఉద్యమకారుల పోరాటం, కళాకారుల ఆవేదన,14 సంవత్సరాల సుధీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవడం కోసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంది వచ్చినా అబద్దాలను ఆడి, ప్రజలను మోసం చేసి,ఆరు గ్యారంటీలు 420 హామీలు,ప్రజలకు ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన పేరిట మార్పు కావాలని ప్రజల్లోకి వెళ్లి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గా వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ఎందుకు వెనకాడుతుందో ప్రజలకు పూర్తిగా అర్థమయిపోయిందన్నారు,ప్రజా పాలన అంటే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించ బడాలి, గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం పూర్తయి,రెండు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పరిపాల నడుస్తుందన్నారు.. ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం ఏర్పడి 76 సంవత్సరాల గడుస్తున్నా,భారత రాజ్యాంగం ప్రకారం 28 రాష్ట్రాలు ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన నడిపిస్తున్నాయన్నారు. 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని మరిచిపోయినట్టేనా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జరుపుతున్న ప్రజా పాలన సందర్భంగా ప్రజాస్వామ్యం వర్థిల్లాలని ఎలా నినదీస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా లేక రైతులు అరిగోష పడుతున్నారు,వేసిన పంటలు ఎర్రబడిపోయి పంటలకు ఎరువులు లేక రైతులు రాత్రి 10 గంటల వరకు ఫర్టిలైజర్ షాపుల ముందు లైన్ లో కట్టి నిల్చోని నిల్చోని ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇదేనా ప్రజా పరిపాలన ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్దంగా స్థానిక సంస్థల ఎన్నికలలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## వైభవోపేతంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు




**నడికూడ ,సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** యుగానికి మూల పురుషుడు శ్రీ విశ్వకర్మ భగవానుడు. ఆ స్వామి జయంతి ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 తేదీన దేశవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆధ్వర్యంలో వైభవోపేతంగా స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ భగవానుడి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ప్రత్యేక ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సహాయ కార్యదర్శి బండ్లోజు రమేష్ చారి, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి మహేందర్ చారి, కడివెండి కృష్ణ మూర్తి, సత్యం చారి, వెంకటేష్ చారి, రాజు చారి, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిరంతర ఉచిత వైద్య సేవలు



**దామెర, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ప్రతిమ ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిరంతర ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. బుధవారం దామెర శివారులో ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాన్ని డాక్టర్ తిప్పని రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉచిత వైద్య సేవలు అందిస్తూ, ఉచితంగా మందులు పంపిణి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తిప్పని రమేష్ కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి రోజు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా దామేశ్వరాలయ అర్చకులు నాగిళ్ల రాజుశర్మ వేద మంత్రాల నడుమ జరిగిన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా డాక్టర్ తిప్పని రమేష్ హాజరై, ప్రైమరీ హెల్త్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పలువురికి ఆయన వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.సుధాకర్, కె.కృష్ణలీల, దామెర మాజీ సర్పంచ్ దామెరుప్పుల శంకర్, మాజీ జడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు హింగె బాబురావు, సంపత్, సుమన్, డాక్టర్ల బృందం, ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం గూడెప్పాడు లోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో కొనసాగుతున్న పెద్దాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రిన్సిపాల్ అనిత విద్యార్థుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 యొక్క ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. మన దేశానికి1947 లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం చే పాలించబడుతున్న హైదరాబాద్ రాష్ట్రం మాత్రం భారత యూనియన్ లో చేరలేదు. 1948లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, రక్షణ శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో" ఆపరేషన్ పోలో" చర్య నిర్వహించి హైదరాబాద్ రాష్ట్రాన్ని 1948 అనంతరం 17 న భారత యూనియన్ లో చేర్చారు. అందువల్ల మనం ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నాము అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తఫాపూర్ వాటర్ షెడ్డును సందర్శించిన నాబార్డ్ అధికారులు



**భీమదేవరపల్లి ,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ముస్తఫాపూర్ వాటర్ షెడ్డును సందర్శించిన నాబార్డ్ తెలంగాణ రీజినల్ ఆఫీస్, డిప్యూటి జనరల్ మేనేజర్.బుధవారం రోజున నాబార్డ్ తెలంగాణ రీజినల్ ఆఫీస్, డిప్యూటి జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే ముస్తఫాపూర్ వాటర్ షెడ్డును సందర్శించడం జరిగినది, దీనిని ఎ.కె. విశ్వనాథ రెడ్డి గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహణలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో ముస్తఫాపూర్ వాటర్ షెడ్డు కార్యక్రమంలో భాగంగా వాతావరణ నిర్ధారిత పథకమలో నీటి సంరక్షణ-భూసార యాజయాన్య పద్దతులు, పందిరి కూరగాయల పెంపకము, సోలార్ కంచె, సోలార్ ద్వార పశుగ్రాసం, భయోగ్యాస్, మెబైల్ స్టాటర్, మొక్కల పెంపకము వంటి వ్యవసాయంలో వాతావరణ మార్పులు, ప్రతీకూల తీవ్రతను తగ్గించడం, ఆదాయాన్ని జీవన భద్రతను పెంచడం కొరకు ఈ పథకం ఉద్దేశం. దీనిలో మచ్చ్యకారుల సహకార సంఘమునకు చేప పిల్లల కొరకు చెక్కు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ వరంగల్ క్లస్టర్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్, యల్. చంద్రశేఖర్, ఏ.జి.యం, హనుమకొండ, ఏ.జి.యం, చైతన్య రవి తంగ, ఎం సి ఆర్ బి డైరెక్టర్ బి వీరారెడ్డి, పాక కుమారస్వామి, వాటర్ షెడ్డు కమిటి సభ్యులు, ముస్తఫాపూర్ మత్స్యకారుల సంఘ సభ్యులు, ఏ.కె.వి.ఆర్.ఆర్.డి.యస్ ప్రతినిధి దేవెందర్ గారలు పాల్గొనినారు.

## కొప్పూర్ లో సఖి సెంటర్ ద్వారా అవగాహన సదస్సు

**భీమదేవరపల్లి ,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**



మండలంలోని కొప్పూరు గ్రామంలోసఖి సెంటర్ ద్వారా అవగాహనా కార్యక్రమ నిర్వహిం చారు. బుధవారం మండలంలోని కొప్పూరుగ్రామం, సర్వోద య సంస్థ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది.సఖి ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మేడం గారు పాల్గొని వివరించడం జరిగింది. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది. ఈ సదస్సులో సఖి కేస్ వర్కర్ భారతి , జె ఆర్ పి స్వరూప, వివో ఏ స్వరూప , సుగుణ ఐలమ్మ పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన సాధించుకున్నాం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి**

**శాయంపేట సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**



నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజాపాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, వైనా కుమారస్వామి , చిందం రవి, చింతల రవి పాల్, రాజేందర్, వరదరాజు, కట్టయ్య, సాదు నాగరాజు, రఫీ, మార్కండేయ, చిరంజీవి, మార్కండేయ, వీరన్న, పత్తి శీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన కావ్య

**హన్మకొండ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**



హన్మకొండ లోని లష్కర్ సింగారం లోని యు పి హెచ్ సి లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగం గా మెగా హెల్త్ క్యాంప్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూమహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

బీజేపీ ఆత్మకూరు మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకార్లు వదిలి వెళ్ళలేదు నిజాం రజాకారుల దోపిడీ అరాచకాల నుండి తెలంగాణ ప్రజలను సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్వహించినటు వంటి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం రజాకార్లు తలొగ్గి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 నాడు విముక్తి చేయడం జరిగిందన్నారు. అప్పటి పోరాటంలో అమరులైనటు వంటి వేలాదిమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహిస్తుంది.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం సమైక్యత దినోత్సవం పేరిట ఇప్పుడు ఉన్న అధికార ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తున్నది. అలా కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహించి చరిత్రను భావి తరాలకు తెలిసే విధంగా చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మండలంలోని గూడెప్పాడ్, కొత్తగట్టు తదితర గ్రామాలలో నిర్వహించడం జరిగింది. అనంతరం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ సెంటర్లో భారత దేశ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, కిసాన్ మోర్చా నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ఆచార్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెలిదే సదానందం, బొల్లెపల్లి రాజు, బయ్య రాజు, పీసాల సాంబయ్య, జక్కుల మహేందర్, రాచర్ల నరేష్, భూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, పిట్టల స్వామి, పోగుల యాదగిరి, కోరుకొప్పుల ప్రశాంత్, బత్తిని వీరస్వామి, బూర దశరథం, కాడబోయిన సునీల్, కొన్నే రాజేందర్, బూర రామనాథం, కొన్ని రాజు, గోనె రాజు, నకాతి యుగంధర్, బలబద్ర దినేష్, ఊకంటి శ్రీనివాస రెడ్డి, కందికొండ ప్రవీణ్, కందకట్ల దిలీప్, కుక్కల సదయ్య, గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, బలబద్ర సాయిరాం, వరికెల రామకృష్ణ, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు



**హన్మకొండ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండకు విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఎన్ఐటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మొదట అదాలత్ సర్కిల్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జరిగిన వేడుల్లో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిడబ్ల్యూఎంసి కమీషనర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగరంలో అర్ధరాత్రి గొలుసు దొంగతనం

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

స్నేహితుడి కోసం రాత్రిపూట రోడ్డుపై ఎదురుచూస్తున్న యువకుడి మెడలోంచి గుర్తు తెలియని దుండగులు బంగారు గొలుసు లాక్కెళ్ళిన ఘటన నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మట్టేవాడ సిఐ ఎన్ కరుణాకర్ రావు కేసు గురించి తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా సప్తగిరి కాలనికి చెందిన కుడితి రవితేజ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం హన్మకొండలోని అతని అన్న ఇంటికి వచ్చి మరల మంగళవారం రాత్రి సమయంలో హైదరాబాద్ కు బయలుదేరే ముందు నగరంలోని ములుగు రోడ్డు దగ్గర కె.ఎస్.ఆర్ గార్డెన్ సమీపంలో ఉంటున్న తన స్నేహితుడైన రాహుల్ ను కలిసి పోదామని వేచి ఉండగా అందాజా మధ్య రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఒక డియో స్కూటర్ పై ముగ్గురు వ్యక్తులు వచ్చి రవితేజను ఇక్కడ ఏమి చేస్తున్నావని అడగగా ఫ్రెండ్ కోసం చూస్తున్నానని అనగా, వారు అక్కడి నుండి వెళ్లిపోయి మరల కొంతసేపటికి అదే స్కూటీపై వచ్చి రవితేజ మెడలోని బంగారు చైను సుమారు ఒకటిన్నర తుల గలదానిని లాక్కొని పారిపోయినారు. ఘటనపై రవితేజ మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.